మంగళవారం, తెలంగాణ
26 మే 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## మొక్కులు తీర్చుకుని వస్తుండగా విషాదం..
### ట్రాక్టర్ బోల్తాపడి ఇంటర్ విద్యార్థిని దుర్మరణం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 25 (నినాదం)** అదుపు తప్పి చెరువు కట్టపై నుంచి ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ఘటన రామారెడ్డి మండల కేంద్రంలో ఆదివారం రాత్రి చోటుచేసుకోగా ఓ యువతి మృతి చెందింది.

**చెరువు కట్టపై..**
రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన నర్సింలు కుటుంబం గ్రామ సమీపంలోని బీరప్ప ఆలయం వద్ద పండగ చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వీరంతా రామారెడ్డి నుంచి బీరప్ప ఆలయం వద్దకు కుటుంబ సభ్యులు,బంధువులతో కలిసి ట్రాక్టర్లో వెళ్లారు. పండగ పూర్తయ్యాక రాత్రి సమయంలో తిరిగి ట్రాక్టర్లో ఇంటికి బయలుదేరారు. ఈ క్రమంలో ట్రాక్టర్ పటేల్ చెరువు కట్టపై నుంచి అదుపుతప్పి కిందకు బోల్తా పడింది.

కుటుంబ సభ్యులకు తీవ్రగాయాలు..
ఈ ఘటనలో ట్రాక్టర్ డ్రైవర్,అతని భార్య, కూతురికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని చికిత్స నిమిత్తం కామారెడ్డికి,అక్కడినుంచి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించారు. అయితే చికిత్స పొందుతూ ట్రాక్టర్ డ్రైవర్ నర్సింలు కూతురు శ్రావ్య(17) మృతి చెందింది. ప్రస్తుతం శ్రావ్య ఇంటర్ మీడియట్ చదువుతున్నట్టుగా తెలుస్తోంది. ప్రమాదంతో రామారెడ్డి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

### పద్మశాలి యువత కోసం
## స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం
### పద్మశాలి కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గుడూరి శ్రీనివాస్

**సిద్దిపేట ప్రతినిధి మే 25(నినాదం):** పద్మశాలి యువత కు ఉపాధి అవకాశాలను మెరుగు పరచడమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో త్వరలో ప్రత్యేక కార్యక్రమం అమలు చేయనున్నట్లు పద్మశాలి కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గుడూరి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం సీఎం రేవంత్ రెడ్డి ని పద్మశాలి కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గుడూరి శ్రీనివాస్ మర్యాద పూర్వ కంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పద్మశాలిలా సమస్యలను సీఎం రేవంత్ రెడ్డితో చర్చించినట్లు శ్రీనివాస్ తెలిపారు. అనంతరం గుడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ... పద్మశాలి లకు ఉపాధి, యువతకు ఉపాధి కల్పనే ధ్యేయంగా జిల్లాల వారిగా స్కిల్ డెవలప్ మెంట్ పో గ్రాం చేపట్టనున్నట్లు తెలిపారు. పద్మశాలి కోఆపరేటివ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పద్మశాలి కోసం స్టడీ సెంటర్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పద్మశాలి లకు ఉపాధి కల్పన ప్రభుత్వ పరంగా అందించాల్సిన ప్రోత్సాహాల ను గురించి నివేదిక రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించినట్లు పద్మశాలి కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గుడూరి శ్రీనివాస్ వెల్లడించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పద్మశాలిలా అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తుందని స్పష్టం చేశారు.

### మార్చాలలో ముగిసిన
## వేసవి శిక్షణ శిబిరం
### వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ కృష్ణారెడ్డి

**కల్వకుర్తి మే 26 (నినాదం):** కల్వకుర్తి మండలంలోని మార్చాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన వేసవి శిబిరాలు సోమవారం ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి పాల్గొనడం జరిగింది. గత 15 రోజులుగా విద్యార్థులకు నృత్యం మరియు ఆట పాటలతో పాటు స్పోకెన్ ఇంగ్లీష్, ఎక్స్పెరిమెంట్, క్రాఫ్ట్ , సైన్సు, సింపుల్ మ్యాథమెటిక్స్, వివిధ అంశాలపై నేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, వేసవికాలంలో పిల్లలు ఎండలో తిరగకుండా శిక్షణ శిబిరాలు నిర్వహించి వారికి ఆటపాటలతో పాటు నృత్యం వివిధ అంశాలపై అవగాహన కల్పించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిరంజీవి వెంకటరమణ, ఉప సర్పంచ్ నిజాముద్దీన్, వార్డు సభ్యులు వట్టపు కిషోర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు నారాయణ గౌడ్, అనంద్, పాండు, అంగన్వాడి ఉపాధ్యాయులు , డాన్స్ మాస్టర్ రాజు,మరియు మాధురి శివాని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మడుపల్లిలో ముగిసిన వేసవి శిబిరం

**మధిర, మే 25 (నినాదం):** రాష్ట్రవ్యాప్తంగా మే నెల 11వ తేదీన మొదలైన వేసవి శిబిరాల నిర్వహణలో భాగంగా 15 రోజులపాటు విజయవంతంగా సమ్మర్ క్యాంపు నిర్వహించి సోమవారం పీఎం ఎస్ హెచ్ ఆర్ ఐ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడుపల్లి ప్రధానోపాధ్యాయులు తోట నరసింహారావు అధ్యక్షతన ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా 6 వ వార్డు కౌన్సిలర్ వేమిరెడ్డి లక్ష్మీ తులసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు తోట నరసింహారావు 15 రోజులపాటు ప్రభుత్వ ఆదేశానుసారం ఈ సమ్మర్ క్యాంపు నిర్వహించడం చాలా సంతృప్తినిచ్చిందని, విద్యార్థులకు ఆటపాటలతో పాటు కాలిగ్రఫీ, డాన్స్, యోగ, కరాటే, కంప్యూటర్ లెర్నింగ్, వేస్ట్ మెటీరియల్ నుంచి అందమైన బొమ్మలు తయారుచేయడం వంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకున్నారని తెలియజేశారు. 6 వ వార్డు కౌన్సిలర్ వేమిరెడ్డి లక్ష్మీ తులసి మాట్లాడుతూ మడుపల్లి పాఠశాల నందు ఈ సమ్మర్ క్యాంపును ఉపాధ్యాయులంతా సమర్థవంతంగా, ఎంతో క్రమశిక్షణతో నిర్వహించారని కొనియాడుతూ, హాజరైన విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మడుపల్లి బస్తీ దవాఖాన పారామెడికల్ సిబ్బంది, ఆశా వర్కర్ల బృందం పాల్గొని వేసవిలో మండుటల్లో జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని సన్ స్ట్రోక్ రాకుండా తీసుకోవలసినటువంటి పలు కీలకమైన సూచనలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ 15 రోజులపాటు విద్యార్థులకు అల్పాహారం, డ్రింక్స్, త్రాగునీరు అందించ డానికి సహకరించిన బుచ్చియ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ముగింపు సమావేశంలో ఉపాధ్యాయులు భూస కోటేశ్వరరావు, బాజోజు జ్ఞానేశ్వరాచారి, పైడిపల్లి కిషోర్, శీలం శ్రీదేవి, ఎస్ సంధ్యా లక్ష్మి, రామచంద్రరావు, తాళ్లూరి సీతా తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోళ్లలో కాంగ్రెస్ సర్కార్ ఘోర వైఫల్యం

కల్లాల్లోనే మగ్గుతున్న ధాన్యం

కేసీఆర్ హయాంలో 5 వేలు ఉన్న వ్యవసాయ కనెక్షన్ చార్జీని 10 వేలకు పెంచిన రేవంత్ ప్రభుత్వం

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట ప్రతినిధి మే 25(నినాదం)** :నంగునూరు మండలం నర్మెట్టలో జరిగిన పెద్దమ్మ, పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరయ్యారు. అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన ఆయన నేరుగా ఈ వేడుకల్లో పాల్గొని స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఉత్సవాల కోసం గ్రామస్తులు అడగగానే రేకుల కోసం రూ. 2.25 లక్షలు, 1400 ఎస్ఎఫ్టీల గ్రానైట్ ను వెంటనే పంపించాను. అన్నారు గ్రామస్తుల కోరిక మేరకు కమ్యూనిటీ హాల్, డబుల్ రోడ్డు, ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ, బ్యాంకు, రామాలయం అభివృద్ధి, గ్రామ పంచాయతీ భవనం, కంప్యూటర్లతో కూడిన స్కూల్ బిల్డింగ్, హెల్త్ సబ్ సెంటర్ తో పాటు.. దేశంలో ఎక్కడా లేని విధంగా గౌరెల హాస్టల్ నిర్మించి నర్మెట్టను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకున్నాం. అన్నారు కాళేశ్వరం నీళ్లతో రైతులు అద్భుతంగా పంటలు పండిస్తే.. ఆ పంటను కొనడంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రోహిణీ కార్తె వచ్చినా ఇంకా వడ్లు కల్లాల్లోనే ఉంటున్నాయి. అని వడ్లలో తేమ శాతం 10 మాత్రమే ఉన్నా మిల్లర్లు కొర్రీలు పెడుతున్నారు. అన్నారు .బస్తాకు 2 కిలోలు ఎక్కువ అడుగుతూ రైతులను దోచుకుంటున్నారు. ఏ-గ్రేడ్ వడ్లను బీ-గ్రేడ్ కింద కొంటూ ఎకరాకు రూ. 600 నుంచి రూ. 700 వరకు రైతులు నష్టపోయేలా చేస్తున్నారన్నారు .బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎవరైనా కొత్తగా వ్యవసాయ మోటారుకు కరెంటు కనెక్షన్ కావాలంటే కేవలం రూ. 5000 డీడీ కడితే సరిపోయేది. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దాన్ని డబుల్ చేసి ఏకంగా రూ. 10 వేలకు పెంచి రైతుల నడ్డి విరుస్తోంది. అన్నారు . బీఆర్ఎస్ హయాంలో ముదిరాజ్ సోదరులకు, మత్స్యకారులకు వలలు,వాహనాలు ఇచ్చి, ఏటా క్రమం తప్పకుండా ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేశామన్నారు..రైతులను ఇబ్బంది పెట్టకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని, రైతుల పంటలన్నీ కొనుగోలు చేసి, రైతుబంధు వేసేలా పాలకులకు మంచి బుద్ధిని ప్రసాదించాలని పెద్దమ్మ తల్లిని ప్రార్థిస్తున్నాను. అమ్మవారి దయతో మళ్లీ అందరికి మంచి రోజులు వస్తాయని ఆకాంక్షిస్తున్నాను. అన్నారు

# ఎమ్మెల్యే ప్రోద్బలంతోనే ఆరెకరాల వెంచర్కు అనుమతి
### టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి ప్రతినిధి, మే 25 (నినాదం):** కామారెడ్డి ఎమ్మెల్యే ప్రోద్బలంతోనే కామారెడ్డి పట్టణంలో ఆరు ఎకరాల వెంచర్కు కమిషనర్ అనుమతులు ఇచ్చారని టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు.

**వెంచర్కు ఆగమేఘాల మీద అనుమతులెందుకు..?**

ఈ సందర్భంగా పలు అంశాలపై టీపీసీసీ జనరల్ సెక్రెటరీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశం నిధులు తీసుకువచ్చి వాటిపై సమీక్ష చేసి ఉంటే బాగుండేదన్నారు. గతంలో ఆరుగురు కౌన్సిలర్లు ఉంటే చివరి వరకు కూడా రూ. లక్ష రూపాయల పని కూడా జరగలేదని,ఇప్పుడున్న 16 మంది కౌన్సిలర్లకు కూడా పైసా పని ఇవ్వలేదన్నారు. కామారెడ్డికి కొత్తగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ ఛార్జ్ తీసుకోగానే ఆరు ఎకరాల వెంచర్కు ఫీజ్ ఇంటిమేషన్ ఇచ్చి అనుమతులు జారీ చేశారన్నారు. అయితే ఈ వెంచర్ ఎవరిది..అంత తొందరగా అనుమతులు ఎందుకు ఇచ్చారని విచారణ చేస్తే అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు.

నిజామాబాద్కు చెందిన వారి వెంచర్..

సదరు వెంచర్ నిజామాబాద్ కు చెందిన సుభిషి డెవలపర్స్కు చెందినదిగా తెలిపారు. సదరు డెవలపర్స్ వెంచర్కు అనుమతి ఇవ్వాలని కమిషనర్కు ఎమ్మెల్యే ఫోన్ చేసి చెప్పగానే ఇచ్చేశారన్నారు.

ఇటీవల నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలకు కేవీఆర్ ఫౌండేషన్,సుభిషి డెవలపర్స్ ఆధ్వర్యంలో బెంచీలు వితరణ చేయడం జరిగిందన్నారు. బెంచీల వితరణకు సుభిషి డెవలపర్స్ ఆర్థిక సహాయం చేసిందని,దానికి కృతజ్ఞతగానే వెంచర్కు ఎమ్మెల్యే అనుమతి ఇప్పించారన్నారు. అయితే వెంచర్ అనుమతిపై కమిషనర్ మాటలు పద్దారని,దీనిపై దృష్టి మరల్చేందుకే మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష చేశారని ఆరోపించారు. పాత టీపీవోతో సదరు వెంచర్ ఫైల్ మొత్తం తయారు చేయించింది ఎమ్మెల్యేనని ఆరోపించారు. మరో మూడు వెంచర్లు అప్రూవల్కు వచ్చాయని,వాటి ద్వారా వచ్చే అవినీతి డబ్బు ఇతర వారికి మళ్లిస్తున్నారని ఆరోపణలు చేశారు. గతేడాది కామారెడ్డి పట్టణాన్ని వరదలు అతలాకుతలం చేశాయని,జీఆర్ కాలనీ మునిగిపోతే ఎమ్మెల్యే తానే దగ్గరుండి డివైడర్లు కూల్చేయించా నని చెప్పారని గుర్తు చేశారు. కానీ డివైడర్లు కూల్చేసి ఏడాది అవుతున్నా దానిని నిర్మించే స్థితిలో ఎమ్మెల్యే లేరని,అభివృద్ధిపై ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఎంతమేర ఉందో దీనిని బట్టి అర్థం అవుతోందన్నారు. శ్మశాన వాటికల అభివృద్ధికి అడ్డుపడుతున్న మూడు నక్కలు పట్టణంలోని హిందూ శ్మశాన వాటికల అభివృద్ధి కోసం హైదరాబాద్కు చెందిన ఎస్ఆర్ ఫౌండేషన్ ముందుకు వచ్చిందని గడ్డం చంద్రశేఖర్రెడ్డి తెలిపారు. అయితే వాటిని అభివృద్ధి చేయడానికి ఎన్వోసీ ఇవ్వాలని ఫౌండేషన్ ప్రతినిధులు కలెక్టర్ను కలిసి వినతిపత్రం అందజేస్తే ఎంక్వైరీ కోసం ఎమ్మెల్యేగాని..అధికారులు గాని శ్మశానవాటికలను విజిట్ చేయలేదన్నారు. ఎన్నికల సమయంలో హిందువుల ఓట్లను ఉపయోగించుకుని రాజకీయ పబ్బం గడిపారని,హిందూ శ్మశాన వాటికల అభివృద్ధికి వాళ్లే అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ముసలి నక్క,కుంటి నక్క,గుడ్డి నక్కలు శ్మశాన వాటిక అభివృద్ధికి అడ్డుపడుతున్నాయని విమర్శించారు.

నక్కల పేరుతో సంచలన వ్యాఖ్యలు..

ముసలి నక్కకు హిందు శ్మశాన వాటికతో అవసరం లేదని,కుంటి నక్కకు నియోజకవర్గంలోని వారి స్వగ్రామం ఉందని,గుడ్డినక్క ఎల్లారెడ్డి నియోజక వర్గానికి వెళ్తుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కామారెడ్డి పట్టణ ప్రజలకు మాత్రం హిందూ శ్మశాన వాటికల అవసరం ఉందన్నారు. శ్మశాన వాటికల అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిన నిధులతో పని చేసి మిగతా పనులను ఎస్ఆర్ ఫౌండేషన్ వారికి అప్పగిస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. శ్మశాన వాటిక టెండర్ అయ్యేదెన్నడు..వారికి అప్పగించేది ఎన్నడని ప్రశ్నించారు. ఎస్ఆర్ ఫౌండేషన్ వ్యక్తి కామారెడ్డికి వస్తే ఎమ్మెల్యే,ఎంపీకి ఎక్కడ పోటీ చేస్తాడోనన్న భయంతోనే ఇక్కడికి రాకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు.

# నాగిరెడ్డిపేట యూనియన్ బ్యాంక్లో సైబర్ నేరాలపై అవగాహన
### ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని ఎస్ఐ భార్గవ్ గౌడ్ సూచన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 25 ( నినాదం ) :** కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సోమవారం సైబర్ నేరాలు,ఓటీపీ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ ఆదేశాలతో అవగాహన కార్యక్రమం కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర ఆదేశానుసారం నాగిరెడ్డిపేట సబ్-ఇన్స్పెక్టర్ భార్గవ్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

**టోల్ ఫ్రీ 1930కు కాల్ చేయాలి: ఎస్ఐ**
సైబర్ నేరాల బారిన పడితే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930కు కాల్ చేయాలని నాగిరెడ్డిపేట్ ఎస్ఐ భార్గవ్ గౌడ్ సూచించారు. బ్యాంకు అధికారులు గానీ,పోలీస్ అధికారులు గానీ ఫోన్ చేసి ఓటీపీలు అడగరని,ఎవరికీ ఓటీపీ చెప్పవద్దని హెచ్చరించారు. అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలన్నారు.

**మాటలు, పాటల ద్వారా అవగాహన**
పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుళ్లు రామంచ తిరుపతి,శేషరావు,పీసీలు ప్రభాకర్,సాయిలు మాటలు, పాటల ద్వారా సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి షీ టీమ్ పీసీ శ్రీశైలం,డబ్ల్యూపీసీ సుప్రజ,బ్యాంక్ మేనేజర్ సాగర్ షిండే,బ్యాంక్ సిబ్బంది,వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బ్యాంక్ కస్టమర్లు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**మధిర, మే 25 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను సోమవారం రోజు మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సమయం లో సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో అండగా నిలుస్తుందని తెలిపారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు వైద్య, అత్యవసర అవసరాల సమయంలో ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ మిరియాల వెంకటరమణ గుప్తా, కౌన్సిలర్ బి వెంకటరమణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, ఎం చక్రి, షేక్ ఫయాజ్, కరీముల్లా, జమీల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్

ఖమ్మం, మే 25(నినాదం ): వేపకుంట్ల గ్రామములో ఇందిరా మహిళా శక్తి భవనం గ్రామ సర్పంచి పొట్లపల్లి రమాదేవి రాజా శంకుస్థాపన చేయడం జరిగింది ఈ యొక్క ఐకెపి ఎ గా బిల్డింగు అంచనా విలువ 20 లక్షల రూపాయలు ఇందులో ఒక బిల్డింగు ఒక షెడ్డు నిర్మాణం జరుగుతుంది బిల్డింగ్ మహిళలందరికీ కూడా సంతోషకరమైనటువంటి శుభవార్తగా వారి ఆత్మ గౌరవానికి ప్రతిక అని గ్రామ సర్పంచ్ తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నేలలా అశ్విని గురవయ్య ప్రభుత్వాధికారులు మాజీ సర్పంచ్ దారా శామ్ పొట్లపల్లి రాజా షణ్ముఖ చారిఐకెపి సభ్యులు పూజల రేణుక శైలజ రమ లక్ష్మి నాగరత్నం గ్రామ మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు వెంటనే చేయాలని రైతుల రాస్తారోకో

**చింతపల్లి, మే 25 ( నినాదం):** ఖాళీ బస్తాలు ఇవ్వడంతో పాటు ధాన్యం కొనుగోలు వెంటనే చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ఎదురుగా హైదరాబాద్ , నాగార్జున సాగర్ రాష్ట్ర రహదారిపై సోమవారం రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఖాళీ బస్తాలు ఇవ్వడంలో కొనుగోలు సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. యార్డులో రాశులుగా పోసి ఉన్న వరి ధాన్యానికి తేమశాతం రికార్డు చేసిన గాని తమ ధాన్యాన్ని ఎత్తడానికి బస్తాలు ఇవ్వడం లేదని రైతుల ఆరోపించారు. ఒకవైపు వర్షం వస్తుందన్న బాధ, మరోవైపు బస్తాలు ఇవ్వకపోవడంతో దిక్కుతోచని స్థితిలో రాస్తారోకో చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. పోలీసుల జోక్యంతో రాస్తారోకో ను విరమించారు. అనంతరం బస్తాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## తాగి వాహనం నడిపితే భారీ మూల్యం

**కొల్చారం, మే 25 (నినాదం ):** మెదక్ జిల్లా కొల్చారం మండలం కేంద్రంలో మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి 10000/- రూపాయలు జరిమానా విధించిన JFCM SPL Mobile Court magistrate sri. Ure Prabaker ఈ సందర్భంగా కొల్చారం ఎస్ఐ వీణ మోహినుద్దీన్ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపరాదు. నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకొని కోర్టు ముందు హాజరు పరుస్తామని తెలియజేశారు.

## గొలుసు దొంగ అరెస్టు
### వివరాలు వెల్లడించిన 3వ టౌన్ఎ స్సై హరిబాబు

**నిజామాబాద్ ప్రతినిధి, మే 25 (నినాదం) :** ఒక ముసలావిడ మెడలో నుంచి చైన్ లాక్కొని పారిపోయిన ఆటో డ్రైవర్ ని 3 టౌన్ పోలీసులు పట్టుకున్నారు. మూడవ టౌన్ ఎస్సై హరిబాబు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 20 ఓ ముసలావిడ శుభ కార్యానికి వెళదామని నగరంలోని కెనాల్ కట్ట వద్ద ఆటో ఎక్కింది. నిజామాబాద్ నగర శివారులోని ఖానాపూర్ కు చెందిన ఆటో డ్రైవర్ విజయ్ ఆ వృద్ధురాలిని ఒక నిర్మానుష్య ప్రాంతానికి తీసుకువెళ్లి ఆమె మెడలోని సుమారు 2 తులాల బంగారు గుండ్ల పేరును, ఆమె వద్ద ఉన్న 200 రూపాయలను లాక్కొని పారిపోయాడు. దీంతో ఆ వృద్ధురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా 3 టౌన్ పోలీస్ వారు కేసు నమోదు చేసి ఆటో డ్రైవర్ కోసం గాలింపు చేపట్టారు. ఈ మేరకు సోమవారం నమ్మదగిన సమాచారం అందడంతో ఖానాపూర్ నివాసి అయిన విజయ్ ని పట్టుకున్నారు. అనంతరం విచారించగా అతను నేరం చేసినట్టు ఒప్పుకోవడంతో , అతని వద్ద నుంచి దొంగలించిన బంగారు చైన్ స్వాధీనం చేసుకుని నేరస్తున్ని రిమాండ్కి పంపించారు.

### కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు

**మిర్యాలగూడ మే 25( నినాదం):** హైదరాబాద్లోని మాసబ్ ట్యాంక్ వద్ద సీనియర్ న్యాయవాది ఖాజా మొయిజుద్దీన్ ని గుర్తుతెలియని వ్యక్తులు వాహనంతో ఢీకొట్టి,ఘోరంగా హత్య చేయడాన్ని నిరసిస్తూ సోమవారం మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను పూర్తిగా బహిష్కరించారు. ఉదయం కోర్టు ప్రారంభ సమయం నుండి సాయంత్రం వరకు న్యాయవాదులెవ్వరూ విధులకు హాజరుకాకుండా ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా జరిగిన నిరసన సభలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు వెంకటేశ్వర్లు ,ప్రధాన కార్యదర్శి జంగిలి ఎల్లయ్యలు మాట్లాడుతూ ఖాజా మొయిజుద్దీన్ అకాల మరియు ఘోర మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోసీనియర్ న్యాయవాదులు ఎండి. ఇబ్రహీం,మేక కుమార్ రెడ్డి రాయారపు భాస్కర్,కోశాధికారి రెడ్డిపల్లి సైదులు,ఘాక్యా రమేష్,పెండ్యాల నరసింహారావు,బొంగర్ల నాగరాజు, తడకమళ్ళ రామ రంగారావు,ఎస్ ఆర్ కె ప్రభాకర్, చిలుకూరి శ్యామ్,కంది బండ శ్రీనివాస్,బంటు మోహన్, దొరపల్లి రాములు,బంటు వెంకటేశ్వర్లు,సిహెచ్ వీడి ప్రసాద్, అలుగుబెల్లి వెంకట్ రెడ్డి, తక్కలపల్లి శ్రీనివాస్తు, మోహన్,ఆర్ సతీష్, కార్తిక్,సీనియర్,జూనియర్ న్యాయవాదులు పాల్గొని తమ ఐక్యతను చాటారు.

### నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ

**గద్వాల ప్రతినిధి మే 25 నినాదం):** జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం వెంకట్రామనగర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనానికి సర్పంచ్ ఈ. శ్రీనివాసుల గౌడ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీకి నూతన భవనం లేక గత ఏడు సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో ఒకే రూములో ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహిస్తూ, పాలకులు, ప్రజలు ఇబ్బంది పడ్డారని,అన్నారు. ఇప్పుడు నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు, సహకారంతో సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి ఏపిఎం ఎల్లప్ప సిసి నాగేశ్వరి పంచాయతీ సెక్రెటరీ జ్ఞానేశ్వరి ఉప సర్పంచ్ టి గీత వార్డ్ మెంబర్లు,సి శ్రీనివాసులు సి జయరాములు బి మహేష్ ఆశ కార్యకర్త వీరమ్మ వాటర్ మెన్ శేఖర్ టి లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ ఉప్పలపాటి స్రవంతికి హృదయపూర్వక అభినందనలు.

**మధిర, మే 25 (నినాదం):** మధిర మున్సిపాలిటీ పరిధిలోని మధిర మాజీ సర్పంచ్ కీర్తిశేషులు చెరుకుమల్లి వెంకటేశ్వరరావు కుమారుడు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు చెరుకుమల్లి విజయ్ కుమార్, సునంద దంపతుల ద్వితీయ కుమారుడు డా. చెరుకుమల్లి రాంప్రసాద్ సతీమణి ప్రస్తుతం హైదరాబాద్ అపోలో హాస్పటల్లో పని చేస్తున్న డాక్టర్ ఉప్పలపాటి స్రవంతి న్యూరాలజీ విభాగంలో జాతీయస్థాయిలో టాపర్గా నిలిచి, కేంద్ర ఆరోగ్య మంత్రి జే . పి నడ్డా చేతుల మీదుగా న్యూఢిల్లీలో ప్రెసిడెంట్ గోల్డ్ మెడల్, మరియు ప్రశంసా పత్రము అందుకున్న సందర్భంగా వారికి, కుటుంబ సభ్యులకు, చెరుకుమల్లి విజయ్ కుమార్ కు చేకూరి శేఖర్ బాబు, వేమూరి సునీల్, చెరుకూరి కృష్ణారావు, ఎలమంచిలి శివ, గడ్డం రమేష్, వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, ములకలపల్లి వినయ్, బోడేపూడి రేవతి, బోడేపూడి వెంకటేశ్వరరావు, తాళ్లూరి వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి ఉపేంద్ర, మేడ వెంకటేశ్వరరావు, దేవ భక్తుని వెంకట్, కర్నాటి శ్రీనివాసరావు, చాలా అప్పారావు, ఎర్రం వెంకటకృష్ణ తమశుభాకాంక్ష లను తెలియజేశారు.